ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు 8లో..

నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే లైసెన్సులు రద్దు 8లో..



రాఘవపూర్‌లో ఈనెల22న అధికారులు పట్టుకున్న మట్టి లారీలు

మట్టి మాఫియాపై కొరడా

- వేబిల్లులు లేకుండానే చెరువు మట్టి రవాణా
- అనుమతులకు మించి భారీగా తవ్వకాలు
- విచారణకు స్థానికులు, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో అనుమతులకు మించి చెరువుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియాపై కొరడా ఝులిపిస్తున్నారు. ఎలాంటి వేబిల్లులు లేకుండా, ఓవర్‌లోడుతో రాత్రింబవళ్ళు లారీల్లో మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అధికారుల పర్యవేక్షణ లేకుండానే మట్టిని పెద్దఎత్తున అక్రమంగా తరలించడంతో జిల్లాస్థాయి నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి కార్యాలయం వరకు ఫిర్యాదులు వెళ్లడంతో అధికారులు రంగంలోకి దిగారు. రెండు రోజుల నుంచి రెవెన్యూ శాఖ అధికారులు మట్టిని తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేయడం ప్రారంభించారు. ఈనెల 22న పెద్దపల్లి మండలం రాఘవపూర్ వద్ద 8 లారీలను రెవెన్యూ అధికారులు తనిఖీ చేయగా, ఏ ఒక్క దానికి కూడా పర్మిట్ లేదని, ఓవర్ లోడుతో మట్టిని తరలిస్తున్నారని గుర్తించారు. అలాగే గురువారం రామగుండం మండలం అల్లూరు చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని భావించిన అధికారులు లారీలను ఆపి తనిఖీ చేశారు. వేబిల్లులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని గుర్తించిన అధికారులు ఐదు లారీలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వేసవికాలం వచ్చిందంటే చాలు.. ఎక్కడైతే చెరువుల్లో నీళ్లు అడుగంటిపోతాయో ఆ చెరువులోని మట్టిని ఇటుక బట్టీలకు అక్రమంగా కొంతకాలంగా తరలిస్తూవస్తున్నారు.

జిల్లాలో 150కి పైగా ఇటుక బట్టీలు

జిల్లాలో పెద్దపల్లి, సుల్తానాబాద్, కమాన్‌పూర్, రామగిరి, ధర్మారం, తదితర మండలాల్లో 150కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. ఇక్కడ తయారయ్యే ఇటుకలు నాణ్యతగా ఉంటాయని వాటికి డిమాండ్ ఉంటుంది. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర ప్రాంతాలకు ఇటుక సరఫరా చేస్తూ ఉంటారు. ఈ ఇటుకల తయారీకి చెరువులో ఉండే ఒండ్రు మట్టితో పాటు, ఫ్లైయాష్ కలిపి తయారుచేస్తూ ఉంటారు. వేసవిలో చెరువులో నీళ్లు తగ్గిన తర్వాత మట్టిని తరలిస్తూ ఉంటారు. ఇందుకోసం జిల్లా అధికార యంత్రాంగా నుంచి అనుమతులు తీసుకొని తగిన మొత్తంలో సీనరేజీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే తక్కువ మొత్తంలో సీనరేజీ సొమ్ము చెల్లించి పెద్దమొత్తంలో అక్రమంగా మట్టిని తరలించుకపోతున్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉంటున్నాయి. ఈ ఏడాది కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి పెద్దచెరువులో మట్టిని తరలించేందుకు గౌరెడ్డిపేటకు చెందిన ఒక ఇటుక బట్టి యజమాని అనుమతులు తీసుకున్నారు. మొదట 4 వేల క్యూబిక్ మీటర్లకు, ఆ తర్వాత 2 వేల క్యూబిక్‌మీటర్లకు 3 లక్షల 84 వేల రూపాయల సీనరేజీ సొమ్ము చెల్లించారు. కానీ ఈ చెరువు నుంచి సుమారు 12 నుంచి 15 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే రామగుండం మండలం అల్లూరు చెరువు మట్టిని తరలించేందుకు సుల్తానాబాద్ మండలం మియాపూర్‌కు చెందిన ఒక వ్యక్తి 2 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించుకునేందుకు 1,28,000 సీనరేజ్ సొమ్మును చెల్లించారు. ఈ చెరువు నుంచి ఆరు రోజుల నుంచి రేయింబవళ్లు నిరాటంకంగా మట్టిని తరలించారు. ప్రభుత్వ నుంచి తీసుకున్న రెండు వేల క్యూబిక్ మీటర్లకు మించి ఎనిమిది నుంచి పదివేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ చెరువుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టిని తరలించుకపోతున్నారని స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో స్థానికులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కలెక్టర్‌కు, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు చేశారు. దీంతో



కమాన్‌పూర్‌లో రెవెన్యూ అధికారులు పట్టుకున్న మట్టి లారీలు

రెండు రోజుల నుంచి అధికారులు మట్టి మాఫియాపై కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి జూలపల్లి చెరువులో మట్టి తరలింపును రెవెన్యూ శాఖ అధికారులు నిలిపివేయించారు. గురువారం అల్లూరు చెరువులో కూడా మట్టి తరలింపును నిలిపివేశారు. ప్రభుత్వ అనుమతులకు మించి మట్టిని తరలించారని దీనిపై లోతుగా విచారణ జరిపి, అక్రమంగా మట్టిని తరలించుకపోయిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సీనరేజీ సొమ్మును వసూలు చేయాలని స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు, తరలింపు త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్



కొత్తపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి రూరల్, మే 23 : జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి తీసుకున్న ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, పెద్దపల్లి సింగిల్ విండో సీఈవో మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాట్నపల్లిలో రైస్‌మిల్లును పరిశీలించిన అదనపు కలెక్టర్

సుల్తానాబాద్, మే 23 : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మీ రైస్ మిల్లులో ధాన్యం దిగుమతుల తీరును గోదాంలను అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్‌ప్రసాద్‌లాల్ గురువారం పరిశీలించారు. ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి వెంటవెంటనే పూర్తి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.

జాతీయ స్థాయి క్విజ్‌లో విజేతలుగా ఎన్టీపీసీ అధికారులు



బహుమతి అందుకుంటున్న ఎన్టీపీసీ అధికారులు

జ్యోతినగర్, మే 23 : జాతీయ స్థాయి క్విజ్ పోటీలో రామగుండం ఎన్టీపీసీ అధికారులు విజేతలుగా నిలిచారు. గురువారం ఢిల్లీ నోయిడాలో పవర్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(పిఎంఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ క్విజ్‌లో డీజీఎం(కెమిస్ట్రీ) ప్రాగ్‌సూద్, ఏజీఎం(ఓఅండ్‌ఎం) హర్మీత్ బగ్గాలు మొదటి స్థానంలో నిలిచారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎన్టీపీసీ విద్యుత్ ప్రాజెక్టులకు చెందిన ఉద్యోగులు ఈ జాతీయస్థాయి క్విజ్ పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన అధికారులను ప్రాజెక్టు ఈడీ కేదార్ రంజన్ పాండు, అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

నేడు పాలిసెట్



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూపరింటెండెంట్లతో సమావేశమైన లక్ష్మీనర్సయ్య

పెద్దపల్లి రూరల్, మే 23 : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. గురువారం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కోఆర్డినేటర్ డా.కె లక్ష్మీనర్సయ్య అయిదు పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్‌లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు, తరువాత, జరుగుతున్న సమయంలో తీసుకోవాల్సిన విషయాలపై వారికి కోఆర్డినేటర్ వివరించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 10 గంటల నుంచి అనుమతించడం జరుగుతుందని, 11 గంటల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించడం జరగదన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్పెషల్ అబ్జర్వర్ రాజేశ్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై హత్య కేసు నమోదు చేయాలి

- డీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కందుకూరి రాజరత్నం



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న డీహెచ్‌పీ నాయకులు

కళ్యాణ్‌నగర్, మే 23: రామగుండం మెడికల్ కళాశాల కాంట్రాక్టర్‌పై హత్య కేసు నమోదు చేయాలని డీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కందుకూరి రాజరత్నం, మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గురువారం ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనం చుట్టూ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లనే రావుల విజయ్ అనే వ్యక్తి మృతి చెందాడని వారు ఆరోపించారు. మెడికల్ కళాశాలలో కూడా భవన నిర్మాణ పనుల్లో ఇద్దరు కార్మికులు మృతిచెందితే వారి మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించారని, కార్మికులకు సేఫ్టీ పరికాలు అందించకుండా కాంట్రాక్టర్ శ్రమదోపిడికి గురిచేస్తున్నాడని ఆరోపించారు. రావుల విజయ్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ కూడా ఇన్ని ఘటనలు జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, భవన నిర్మాణం చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తొడుపునూరి రమేష్, రాము, మొండి, ప్రసాద్, రాంబాబు, రాజు, నరేంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివక్ష చూపితే సహించేది లేదు

జూలపల్లి, మే 23 : చిన్న, సన్నకారు రైతులపై వివక్ష చూపితే సహించేదిలేదని బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్ మండిపడ్డారు. మండ ల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. కోతలు లేకుండా తడి సిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.

కుటుంబ తగాదాలతో ఆత్మహత్యాయత్నం

పాలకుర్తి, మే 23: మండలం పరిధిలోని జయ్యారం గ్రామంలో కుటుంబ తగాదాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనకు వారసత్వంగా వచ్చిన భూమిలో కుటుంబ సభ్యులు వాటా కోరుతూ మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ గురువారం గ్రామానికి చెందిన మేర్గు పర్వతాలు అనే వ్యక్తి తన ఇంటిలో భార్య, కూతురుతోపాటు పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన యువకులు గమనించి అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలి

పాలకుర్తి, మే 23:ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని బసంత్‌నగర్ ఎస్‌ఐ ఆర్ స్వామి అన్నారు. గురువారం బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేయడంతో పాటు జాతీయ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వహనదారులు తప్పని సరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, మైనర్లకు వాహనలు ఇవ్వవద్దని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. రెండవ ఎస్‌ఐ శివానిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలి

- కూలీలకు కనీస సౌకర్యాల కల్పించాలి - పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ షఫియుల్లా



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న షఫియుల్లా

పెద్దపల్లిటౌన్, మే 23: ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా సూచించారు. గురువారం జిల్లాకు విచ్చేసిన బి.షఫియుల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనుల లక్ష్యాలు, లేబర్ టర్న్‌ఔట్, మొక్కల పెంపకం వివరాలు, స్వచ్ఛభారత మిషన్, గ్రామాలలో పారిశుధ్య చర్యలు తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. షఫియుల్లా మాట్లాడుతూ ప్రతి మండలానికి ఉపాధిహామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామం వారీగా రెగ్యులర్‌గా రివ్యూ నిర్వహిస్తూ మంజూరుచేసిన ఉపాధిహామీ పనులు త్వరితగతిన సకాలంలో పూర్తయ్యేలా మండల స్థాయి అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి లేబర్ టర్న్‌ఔట్ పెంచాలని, కూలీలకు వంద శాతం చెల్లింపులు చేయాలన్నారు. ఉపాధిహామీ పనులు పూర్తిచేయడంలో అధికారులు పోటీతత్వంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులలో 60శాతం వరకు వ్యవసాయ ఆధారిత వసతుల కల్పన పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ఫార్మ్‌పాండ్స్ ఫిష్‌పాండ్స్ నర్సరీ ప్లాంటేషన్, భూ అభివృద్ధి పనులు, కాల్వలో చెత్త తొలగింపు వంటి పనులపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే నాటికి మంజూరు చేసిన ఉపాధిహామీ పనులు మొత్తం పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మానవాళి జీవనానికి మొక్కలు పెంపకం అత్యంత అవసరమని, ప్రస్తుతం పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మొక్కలను పెంచడం వల్ల భవిష్యత్తు తరాలను సంరక్షించ గలుగుతామని, రాబోయే వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టాలని, పెద్దఎత్తైన మొక్కలను నాటి వాటి సంరక్షణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మొక్కల పెంపకం కోసం అనువైన స్థలాలను ముందుగానే గుర్తించి, ఉపాధిహామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు పూర్తి చేయాలని, నర్సరీ ప్లాంటేషన్ కింద నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు మొక్కలు సకాలంలో సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వానాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను వినియోగించుకునేలా భూగర్భ జలాలను పెంచాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అవసరమైన మేర ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను అవసరమైన చోట విస్తరించాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ చెత్త నిర్వహణకు స్వశక్తి మహిళా సంఘాలు గ్రామ సంఘాలచే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, మండలంలో సెంటర్, గ్రామానికి దూరంగా ప్లాస్టిక్ చెత్త నిర్వహణ యూనిట్‌లను స్వతంత్రంగా నడిచే విధంగా ఏర్పాటుచేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలలో రోడ్లపై చెత్త ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పరిశుభ్రంగా లేని గ్రామాల్లోని అధికారులపై చర్యలు తీసుకొని స్పష్టమైన మెసేజ్ పంపాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క అధికారి చాలెంజ్‌గా తీసుకుంటూ గ్రామాలలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజు చెత్త తరలింపు చేయాలని, రోడ్లను శుభ్రం చేయాలని, బయట చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుబాటులో ఉన్న వసతులను, సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ క్లీన్‌అండ్‌గ్రీన్ గ్రామాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో నరేందర్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మురళి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి



మార్కెట్‌లో ఆక్రమణలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రమ

మంథని, మే 23: మున్సిపల్ పరిధిలోని, కూరగాయల మార్కెట్ ఏరియాలో వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్‌పెండ్రి రమ-సురేష్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక కూరగాయల మార్కెట్‌ను, ప్రధాన రహదారిని మున్సిపల్ చైర్మన్‌పెండ్రి రమ-సురేష్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారులకు పలు సూచనలు చేసి తప్పకుండా పాటించాలన్నారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో కూరగాయలను అమ్మకూడదన్నారు. వ్యాపారస్తులకు ఎంత అయితే కేటాయించిన స్థలాలు ఉన్నాయో వాటిలో మాత్రమే ఉపయోగించుకోవాలని రోడ్లను ఆక్రమించి వాహనదారులకు సామాన్యులకు ఇబ్బంది కలిగించకూడదన్నారు. పలుమార్లు చెప్పినప్పటికి కొంతమంది వ్యాపారస్తులు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు సామాన్యులకు ఇబ్బంది కలగకుండా మార్కెట్లో ఉన్న గద్దెలను వినియోగించుకుంటూ రోడ్లపై అమ్మకాలు తగ్గించాలని కోరారు. పాడైపోయిన కూరగాయలను సైతం ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్‌కు సంబంధించిన వాహనాల్లో వేయాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అప్పటివరకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న గడ్డం శ్రీనివాస్

కాంగ్రెస్‌లో చేరిక

కళ్యాణ్‌నగర్, మే 23: కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో 50మంది మహిళలు చేరారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ చేరికలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సదానందం, రమణ, వంగా వీరాస్వామి, ఖదీర్, గోవర్ధన శాస్త్రీ, శ్రీధర్, భారత్, అరవింద్, పి.శంకర్, నాగేశ్వర రావు, రాజు పాల్గొన్నారు.

జేఎన్టీయూలో ప్రశాంతంగా ఎడ్‌సెట్

రామగిరి, మే 23: తెలంగాణ రాష్ట్ర ఎడ్‌సెట్ పరీక్షలు మంథని జేఎన్టీయూలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. రెండు సెషన్లలో జరిగిన పరీక్షల్లో ఉదయం 150 మందికి 123 మంది, మధ్యాహ్నం 150 మందికి 125 మంది పరీక్షలకు హాజరయ్యారు. నిర్ణీత సమయానికి హాజరుకాని ఒక విద్యార్థికి పరీక్ష రాసేందుకు అనుమతి లభించలేదు. ఎడ్‌సెట్ పరీక్షలో 83 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆసుపత్రుల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు

- విద్యుత్ శాఖ ఎస్ఈ బొంకూరి సుదర్శన్

పెద్దపల్లిటౌన్, మే 23: జిల్లాలోని ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సంచాలకులు/వరంగల్ హెచ్ఆర్‌డీ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యుత్ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చేశామని, సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో 320 కేవీ జనరేటర్ అందుబాటులో ఉందని, ఏదైనా సాంకేతిక ఇబ్బంది వల్ల విద్యుత్ సరఫరా అవాంతరం ఏర్పడినప్పుడు జనరేటర్‌ను ఉపయోగిస్తున్నట్లు వైద్య కళాశాల వర్గాలు తెలిపాయన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్య ఉంటే విద్యుత్ అధికారులతో సంప్రదించడానికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నామని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని, ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

కన్నుల పండువగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

జూలపల్లి, మే 23. మండలంలోని కుమ్మరికుంటా గ్రామంలోని వేంకటేశ్వర స్వామి రథోత్సవం వేడుకలను గ్రామస్తులు గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, నాయకులు కామరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

గూగుల్ పే లో టీమ్ లీడర్స్

★ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గూగుల్ పే కంపెనీ కోసం టీమ్ లీడర్స్ కావలెను. అర్హత : డిగ్రీ మరియు సేల్స్‌లో 2 సం॥రాల అనుభవం తప్పనిసరి. జీతం : 7 లక్షల వరకు (అర్హతను బట్టి). సంప్ర॥ 9849011099

AJW-5884

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 8374272245.

AJV_192817

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

రేపే బ్రహ్మాండమైన విడుదల
LOVE ME చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంధ్య ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రగోపాల్ - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | శ్రీసాయిరామ్ 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.05pm
PVR ఎస్‌ఐ నోవా - మల్లాపూర్ 7.10pm
INOX జివిపిఎమ్ - మదీనగూడ 5.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.35pm
జె.పి. సినిమాస్ - చందానగర్ 1.35pm
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 2.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

26 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



సైదాపూర్ పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం

సైదాపూర్, మే 23: సైదాపూర్ మండల కేంద్రం నుం చి ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. గురువా రం తెల్లవారు జామున పె ట్రోలిం గ్ చేస్తున్న పోలీసుల ను చూసి వెంకటేశ్వ ర్లపల్లి గ్రామ శివారులో టీఎస్08 యూబీ 3009 నంబర్ గల ట్రాలీ వాహనాన్ని రోడ్డుపై వదిలి కొందరు వ్యక్తులు పరారయ్యారు. ఆ వాహనాన్ని తనిఖీ చేయడంతో అందులో 26 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం కనిపించాయి. వాహనం నంబర్ ఆధారంగా విచారించగా చిగురుమామిడి మండలం బొమ్మన పల్లికి చెందిన వల్లెపు అనిల్, బత్తుల కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి బియ్యాన్ని బీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.05pm | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
INOX జివిపిఎమ్ - మదీనగూడ 11.00am | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 2.00pm | జె.పి. సినిమాస్ - చందానగర్ 4.35pm
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm | INOX జివిపిఎమ్ - మదీనగూడ 2.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am | INOX నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.15am
SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
GLOBAL CINEMAS LLP

రవ్వా శ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి

నలిమెల భాస్కర్ ఎంపిక

ఈ నెల 26న హైదరాబాద్‌లో ప్రదానం



కరీంనగర్ కల్చరల్, మే 23: ఆచార్య రవ్వా శ్రీహరి సంస్కృతాంధ్రపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 26న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, ఎన్‌టీ ఆర్ స్టేడియంలో జరిగే ఆచార్య రవ్వా శ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి తెలుగు భాషా సాహిత్యంలో విశేష పరిశోధనకు జిల్లా కేంద్రానికి చెందిన బహుభాషా వేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ ఎంపికయ్యారు. ఈ మేరకు సమన్వయ కర్త ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, కార్యదర్శి డాక్టర్ అప్పం పాండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారం కింద 50 వేల రూపాయల నగదు బహు మతి అందించనున్నారు. ముఖ్య అతిథిగా పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నర సింహారెడ్డి, అతిథులుగా విశ్వనాథ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ వెలిచాల కొండలరావు, పాత్రికేయుడు కె రామచంద్ర మూర్తి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి, పూర్వ సంస్కృత శాఖా ధ్యక్షుడు ఆచార్య ఎ రాములు, సాహితీ పరిశోధకుడు డాక్టర్ శ్రీరంగాచార్య, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాద కులు డాక్టర్ కె శ్రీనివాస్, ఆయుర్వేద వైద్య పరిశోధకుడు డాక్టర్ భాగవతం రామారావు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (యుఎస్ఏ) రవ్వా రమేశ్ హాజరుకానుండగా ప్రొఫెసర్ కె యాదగిరి అధ్యక్షత వహించ నున్నారన్నారు. సుమారు 14 భాషల్లో ప్రావీణ్యం సాధించిన వ్యక్తిగా, విశ్రాంత తెలుగు అధ్యాపకులుగా, నిత్య పరిశోధకు లుగా ఉంటున్న కవి, రచయిత డాక్టర్ భాస్కర్‌కు ఈ పురస్కారానికి ఎం పిక కావడం పట్ల ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలియ జేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

సెలవులో రాజన్న ఆలయ ఈవో

ఇన్‌చార్జి ఈవోగా రామకృష్ణ



వేములవాడ టౌన్, మే 23 : వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈవో కృష్ణప్రసాద్ అనారోగ్యం కారణంగా 15 రోజులు సెలవులో వెళ్లారు. దేవాదాయ శాఖలో రీజనల్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో గురువారం రాజన్న ఆలయానికి వచ్చిన రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో ప్రతాప నవీన్ ప్రసాదం అందజేశారు. సూపరిం టెండెంట్‌లు సిరిగిరి శ్రీరాములు, నర్సయ్య, అశోక్ ఉన్నారు.

ఇన్‌చార్జి వీసీని కలిసిన ఎస్‌యూ అధికారులు



ఎస్‌యూ ఇన్‌చార్జి వీసీకి అభినందనలు తెలుపుతున్న యూనివర్సిటీ అధికారులు

గణేశ్‌నగర్,మే 23: శాతవాహన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన కె సురేంద్ర మోహన్‌ను గురువారం సచివాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ రవీందర్ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. సురేంద్ర మోహన్ ప్రస్తుతం రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ విభాగానికి కార్యదర్శిగా ఉన్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ అధికారులు ఇన్‌చార్జి వీసీతో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా యూనిర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు ఇన్‌చార్జి వీసీ సురేంద్ర మోహన్ తెలిపారని వారు తెలిపారు.

పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్,మే 23: శాతవాహన యూనివర్సిటీ బీఈడీ ఒకటవ సెమిస్టర్, ఎంఈడీ ఒకటవ, మూడో సెమిస్టర్, ఎల్.ఎల్.బి ఒకటో సెమిస్టర్‌లకు సంబం ధించిన పరీక్షల తేదీలను యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ విడుదల చేశారు. దీనికి సంబంధించిన వివరాలు యూని వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

రూ.5 లక్షల నష్టం

ఎల్లారెడ్డిపేట, మే 23:జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం విద్యుత్ తీగలు చెట్ల కొమ్మలకు తాకడంతో ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలోని సుమారు 30 ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. భారీ శబ్దంతో ఒక్క సారిగా మంటలు ఎగిసి పడడంతో ఇళ్లలోని టీవీలు, కూలర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు కాలిపోయాయి. సుమారు రూ.5లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు. విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తాకడంతో ఇళ్లలోని పరికరాలు కాలిపోయాయని పేర్కొన్నారు. చెట్ల కొమ్మలకు దగ్గరలో ఉన్న తీగలను సరి చేయాలని పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తీగలను సరి చేయడంతోపాటు తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.


ఆసుపత్రిలో అగ్నిప్రమాదం


కరీంనగర్ క్రైం, మే 23: కరీంనగర్ కోర్టు సమీపంలోని లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో బుధవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆసుపత్రి ఎలివేషన్ బోర్డులో మంటలు అంటుకున్నాయని కరీంనగర్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ తెలిపారు. సమా చారం అందుకున్న వెంటనే ఫైరింజన్‌తో సహా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసినట్లు తెలిపారు. స్వల్ప నష్టం వాటిల్లగా ఎవరికీ ప్రమాదం జరగలేదని తెలిపారు.

విజయవంతమైన 4వ వారం
BLOCKBUSTER HIT



AMB ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 10.40pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి. సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP







కోటలో ఉన్న ఫిరంగి

'ఎలగందల్'కు ఆదరణ ఏదీ?

భగత్‌నగర్, మే 23: ఎలగందల్ కోట పర్యాటక శోభితం.. నిరాదరణకు గురవుతున్న కళా కట్టడం.. కాకతీయల కళా చిహ్నంగా నిర్మితమైన కోట.. పంచరాజవంశీయుల పాలనలో విలసిల్లింది. అలనాటి జిల్లా కేంద్రం... నిజాం పరిపాలనలో ఎలగందల్ కోటలోనే ప్రధాన కార్యాలయం... పర్యాటకంగా ఎంతో విశిష్టత ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కళాచిహ్నం నిరాదరణకు గురవుతున్నది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఆనుకుని మానేరు నది ఒడ్డున ఉన్న ఎలగందల్ గ్రామంలోని కోట చారిత్రాకంగా గుర్తింపు పొందింది. కాకతీయులు, కుతుబ్‌షాహీ వంశీయులు, మొఘల్ సామ్రాజ్యం, హైదరాబాద్ నిజాం, ఆసఫ్‌జాహీల పాలనలో విలసిల్లిన ఎలగందల్ కోటపై పట్టింపుకరువైంది. ఆంధ్రప్రదేశ్ సమైక్యరాష్ట్రంలో ఎలగందల్ కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు యాభై లక్షల రూపాయలు కేటాయించారు. సంవత్సరం పాటు పర్యాటక శాఖ వారు లైటింగ్ ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడంతో కొంత మేర పర్యాటకులు ఎలగందల్ కోటను వీక్షించేందుకు వందల సంఖ్యలో తరలి వచ్చేవారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పిడుగు పాటుకు ప్రొజెక్టర్‌లు చెడిపోయాయి.

పురాతన జ్ఞాపక చిహ్నాలు

ఎలగందల్ కోటలో పురాతన జ్ఞాపక చిహ్నాలు ఎన్నో ఉన్నాయి. కొండ శిఖరాన ఉన్న ఎత్తైన కోట, తూర్పు ద్వారానికి వెలుపల ఉన్న బృందావన సరస్సు 1774లో ఫాఫర్-ఉద్-దౌలా చేత నిర్మించబడినది. ముస్లిం సన్యాసులైన సయ్యద్ షాహ, మునావర్ క్వాద్రి సాహెబ్, దులా షాహ సాహెబ్, సయ్యద్ మరూఫ్ సాహెబ్, షాహ తాలిబ్ బిస్మిల్లా సాహెబ్ వాలి హైదర్ సాహెబ్ సమాధులు కదిలిస్తే కొండ మీద ఉన్న మినార్‌లు ఊగుతాయని నానుడి. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న మరో రెండు మినార్లు నిజాం రాజులు నిర్మించారు. ఈ మినార్లు ఎక్కడానికి లోపలి నుంచి మెట్లు ఉంటాయి. వీటితో పాటు ఎలగందల్‌కోట నుంచి మానకొండూర్ వరకు 9 కిలోమీటర్ల మేర రహస్య సొరంగ మార్గం ఉందని ఇప్పటికీ ప్రజలు నమ్ముతారు.

పర్యాటకులకు రక్షణ కరువు

ఎలగందల్ కోటను చూడడానికి నిత్యం పర్యాటకులు వస్తున్నా అధికారులు మాత్రం రక్షణ చర్యలు చేపట్టడంలో విఫమయ్యారనేది వాస్తవం. ఎలగందల్ కోటను చూడానికి లోపలికి వెళ్లిన వారు కోట పైన చిన్నా పెద్ద ఎవరికి ఇష్టం వచ్చినట్ల వారే తిరిగి రావాల్సిందే. కోట పైభాగంగా రక్షణ చర్యలు ఏం లేకపోవడం విమర్శలకు తావు ఇస్తున్నది. పర్యాటకుల రక్షణ కోసం కోటపై భాగంలో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

పంచరాజవంశీయుల పాలన

ఎలగందల్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకుని ఐదుగురు రాజవంశీయులను ఎలగందల్ కోట నుంచి పాలన కొనసాగించారు. 1083-1323 సంవత్సరం మధ్య కాలంలో కాకతీయుల రాజవంశీయులు ఎలగందుల కోటను నిర్మించారని చరిత్ర పాఠాలు చెబుతున్నారు. యోధులైన ముసు నూరి నాయక్, రాచర్ల పద్మనాయక్‌లు ఎలగందల్ కోటను దృఢంగా చేశారు. 16వ శతాబ్దంలో కుతుబ్‌షాహి వంశస్తులు కోటను ఆక్రమించుకుని క్యుయినముల్‌ఉల్‌ను కమాండర్‌గా నియమించారు. అనంతరం మొఘల్ సామ్రాజ్యం ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం ఉల్‌ముల్క్ నిజాం ఉల్ ముల్క్. నిజాం ఆసఫ్షాహి 1724-1748 వరకు ముగ్రాబ్ హయాంలో అమీన్‌ఖాన్ ఎలగందల్‌కు ఖిలేదార్‌గా నియమించ బడ్డాడు. నవాబ్ సలాబత్ జంగ్ హయాంలో మిర్జా ఇబ్రహీం దంసా ఖిలేదార్ అయ్యాడు. సికందర్ ఝా 1803-1823 వరకు పాలించాడు. 1754 సంవత్సరంలో దంసా ఈ కోటను పునర్నిర్మాణం చేసినట్లు చరిత్ర చెబుతున్నాయి. బహదూర్‌ఖాన్, కరీముద్దీన్‌లు తరువాతి కాలంలో ఖిలేదారులుగా పనిచేశారు. ఎలగందల్ ఖిలేదారుగా పనిచేసిన కరీముద్దీన్ పేరు మీదనే కరీంనగర్ మారినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. 1905 సంవత్సరంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఆరవ నిజాం మహబూబ్ అలీఖాన్ జిల్ల కేంద్రాన్ని ఎలగందల్ నుంచి కరీంనగర్ మార్చారు.



ఎలగందల్ కోట ముఖద్వారం

తెల్లకందులు.. వెలగందుల.. ఎలగందుల

పూర్వం ఈ ఊరి పేరు బహుదాన్యా నగరం. కాకతీయుల కాలం నుంచి ఎలిగందులగా పిలువబడుతున్నది. ఎలగందుల గ్రామం చుట్టు ప్రాంతాల్లో ఎక్కువగా తెల్ల కందులు పండేవని ప్రసిద్ధి. దీంతో ఈ గ్రామానికి రాను రాను తెల్లకందుల పోయి ఎలగందల గ్రామం పేరు స్థిరపడిందనే చరిత్ర నానుడిలో ఉంది. తెల్లకందుల అన్న పేరు చింతామణి చెరువు వద్ద ఉన్న శాసనంలో స్పష్టంగా చెక్కబడి ఉంది. కొంత మంది మొదటి వెలగందుల గ్రామంగా ఉన్న పేరుకాస్త ఎలగందులగా స్థిరపడిందని చెప్పుకుంటుంటారు.

శత్రు దుర్భేద్యమైన కోట

ఎలగందల్‌కోటను పాలించిన రాజులు శత్రు దుర్భేద్యంగా నిర్మించు కున్నారు. శత్రువుల భారి నుంచి కోటను, దాడుల నుంచి కాపాడుకోవ డానికి ఎలగందల్ పాలకులు కోట చుట్టు ఐదుమీటర్ల (16అడుగుల) వెడల్పు 4 మీటర్లు (13 అడుగులు) లోతుతో పెద్ద పెద్దకందకాలు కోట చుట్టూ తవ్వి కందుకంలో రక్షణ కోసం మొసళ్లను వదిలి రక్షణ పొందే వారని చరిత్ర చెబుతున్నది.

నైసర్గిక స్వరూపం

కరీంనగర్ జిల్లా కేంద్రానికి 10కిలో మీటర్ల దూరంలో ఉండి మానేరు నదీ తీరాన ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో జిల్లాల పునర్ వ్యవస్థీరణలో భాగంగా ఈ గ్రామం కరీంనగర్ మండలం నుంచి కొత్తపల్లి మండలంలోకి మార్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 997 ఇళ్లతో 3,937 జనాభా, 1,720 హెక్టార్లలో విస్తరించి ఉంది.

● కాకతీయుల కాలం నుంచి నిజాం రాజ వంశీయులు ఆసంజాహీ వంశీయుల వరకు ఎలగంగల్ కోట నిత్యం కళా వైభవాన్ని చాటినప్పటికీ నేడు కళ విహీనంగా తయారై నిరాదరణకు గురవుతున్నది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలగంగల్ కోట అభివృద్ధిపై దృష్టి సారించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నది.



మినార్



కోటిలింగాల గోదావరి వద్ద పారిశుధ్య లోపం

● పుష్కర ఘాట్లపై పేరుకు పోయిన చెత్త ● గోదావరిలో స్నానాలకు ఇబ్బంది పడుతున్న భక్తులు ● పట్టించుకోని అధికారులు



ఘాట్లపై భక్తులు వదిలి పెట్టిన దుస్తులు, వ్యర్థ పదార్థాలు

వెల్గటూర్, మే 23: ప్రసిద్ధ శైవ క్షేత్రం కోటిలింగాల వద్ద గోదావరి నదిలో పారిశుధ్యం లోపించింది. పుష్కర ఘాట్లపై ఎక్కడ చూసినా భక్తులు వదిలిన పాత బట్టలు, వ్యర్థ పదార్థాలు దర్శనమిస్తున్నాయి. దీనితో గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం వరకు ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గోదావరి కళకళలాడేది. అప్పుడు భక్తులు పుష్కర ఘాట్ల వద్ద స్నానాలు చేసేవారు. పాత బట్టలను గోదావరిలో వదిలి పెడితే తమకు ఉన్న దోషాలు పోతాయని నమ్మే భక్తులు తమ వద్ద ఉన్న పాత దుస్తులను గోదావరిలో వదిలి పెట్టారు. స్నానాలు చేయడానికి గోదావరిలో దిగిన భక్తులకు నీటిలో తేలిన పాత దుస్తులు తమకు తగిలే సరికి స్నానాలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండలకు గోదావరి లో నీటి మట్టం తగ్గింది. ఈ క్రమంలో భక్తులు వదిలి పెట్టిన దుస్తులు, వ్యర్థ పదార్థాలు పుష్కర ఘాట్లపై దర్శనమిస్తున్నాయి.

వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని దూర ప్రాంతాల నుంచి పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులు గోదావరిలో, పుష్కర ఘాట్లపై పడి ఉన్న చెత్తను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మండి పడుతున్నారు. పుష్కర ఘాట్లపై పాత దుస్తులు ఎక్కడ పడితే అక్కడ పడి ఉండి పారి శుధ్యం లోపించినా పట్టించుకున్న నాథుడు లేడు. ఆలయ అధికారులు, పంచాయితీ అధికా రుల సమన్వయ లోపంతో పారిశుధ్యం ఎక్కడ వేసిన చెత్త అక్కడే అన్న చందంగా మారిం ది. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి గోదావరిలో తేలిన చెత్తతో పాటు పుష్కర ఘాట్లపై ఉన్న వ్యర్థ పదార్థాలను వెంటనే తొలగించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. గోదావరిలో తేలిన చెత్తా చెదా రంపై ఆలయ ఈవో కాంతారెడ్డి, పంచాయితీ కార్యదర్శి కరుణాకర్ లను 'ఆంధ్రజ్యోతి' వివ రణ కోరగా రెండు, మూడు రోజుల్లోనే గోదావరి విపరీతంగా తగ్గడంతో భక్తులు వదిలి పెట్టిన వ్యర్థ పదార్థాలు తేలాయని వాటిని తొలగించడానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే జిల్లాను ఆదర్శంగా నిలపాలి

ప్రజారోగ్య శాఖ సంచాలకుడు డాక్టర్ రవీంద్రనాయక్



మాట్లాడుతున్న రవీంద్రనాయక్

సిరిసిల్ల, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై వైద్యాధికారులు పూర్తి అవగాహనతో ఉండాలని, ఫైర్ సేఫ్టీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలు పరచడంతో పాటు వాటి లక్ష్యాలను సాధించి రాష్ట్రంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాను ఆదర్శంగా నిలపాలని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాయక్ దిశానిర్దేశం చేశారు. గురువారం జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను ఆన్‌లైన్ ద్వారా రిపోర్టు చేయాలని తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉండాలన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఉంటుందని, దీనిపై అందరూ అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రజిత, డీపీవో ఉమాదేవి, డాక్టర్ నయాంజాన్, ఏవో సీహెచ్ శ్రీనివాస్, రాజ్‌కుమార్, కార్తీక్, బాలయ్య, సురేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నరసింహుడి ఆలయం



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ధర్మపురి, మే 23: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో గురువారం కిటకిటలాడాయి. వైశాఖ శుద్ధ పౌర్ణమి తోడుగా సెలవు దినాలు కావటంతో దూర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు క్షేత్రానికి తరలి వచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. లక్ష్మీనృసింహస్వామి, అనుబంధ ఆలయాలకు భక్తులు చేరుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టికెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కల్యాణం పూజలు చేయించారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ, అర్చకులు పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తిగీతాలతో ప్రతి ధ్వనించాయి. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ నేతృత్వంలో సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఎండ తీవ్రతపై భక్తుల దాహార్తీ తీర్చడం కోసం ఆలయం పక్షాన చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలయ సూపరింటెండెం ట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, వేదపారాయణ దారుపాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ,బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ వివాదంలో ఒకరి రిమాండ్

వేములవాడ టౌన్, మే 23 : భూ వివాదంలో అల్వాల్‌కు చెందిన ఇనుగంటి శ్రావణ్ రావును రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గురువారం తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం వివరాలు వెల్లడించారు. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయకు తనది కానిని భూమిని ముస్తాబాద్ మండలం ఆవునూర్‌కు చెందిన మంత్రి రఘు రూ.20 లక్షలకు విక్రయించాడు. కొంత భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేశాడు. మిగతా భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా నక్సలైట్‌నని, డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరించాడు. ఈ విషయంలో గతంలోనే రఘుని రిమాండ్‌కు తరలించారు. ఇటీవల రఘుకు సహకారంగా అల్వాల్‌కు చెందిన ఇనుగంటి శ్రావణ్‌రావు మరో వ్యక్తి డబ్బుల విషయం మర్చిపోవాలని విజయను బెదిరింపులకు గురి చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో శ్రావణ్‌రావుపై కేసు నమోదు చేసి కోనరావుపేట మండల పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులకు సహకరించిన పలువురిపై దర్యాప్తు కొనసాగుతోందని ఇనుగంటి శ్రావణ్‌రావు ద్వారా ఎవరైనా మోసపోతే పోలీసులను సంప్రదించాలని డీఎస్పీ సూచించారు.

నకిలీ డాక్యుమెంట్స్ వ్యవహారంలో మరొకరు

సిరిసిల్ల క్రైం: భూమి వ్యవహారంలో నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయకుండా మోసానికి పాల్పడిన సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన రాగుల రాములును గురువారం రిమాండ్‌కు తరలించామని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌లోని సర్వే నంబరు 960 బై బీలో 363 చదరపు గజాల భూమిని ఎల్లారెడ్డిపేటకు చెందిన ఉప్పుల నారాయణకు 10 సంవత్సరాల క్రితం రూ.3 లక్షలకు విక్రయించాడు.భూమికి హద్దులు చూపించకపోవడంతో అనుమానం వచ్చిన నారాయణ తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాడు. ఆ భూమి ప్రభుత్వానికి చెందినదిగా రికార్డు అయ్యిందని తేలింది. మోసపోయినట్లు తెలుసుకున్న నారాయణ సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రాములుపై చీటింగ్ కేసు నమోదు చేశామని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. రాములుపై ఇప్పటికే 20 కేసులు నమోదయ్యాయని, ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

కారు బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

శంకరపట్నం, మే 23: శంకరపట్నం మండలం ఆముదాపల్లి గ్రామంలో కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఆముదాలపల్లికి చెందిన గురువారం పుట్టపాక సమ్మయ్య బైక్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో సమ్మయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. ఈఎంటీ సతీష్‌రెడ్డి, పైలట్ ఖాజాఖలీల్ ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య



తరుణ్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మే 23 : ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో పనులు చేయకుండా తిరిగితే బతకడం ఎట్లా? అని తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన యువకుడు న్యాలపల్లి తరుణ్ (22) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామంలోని జ్యోతి- శ్రీనివాస్ నిరుపేద దంపతుల చిన్న కొడుకు తరుణ్. పదో తరగతి వరకు చదివి మధ్యలోనే మానేశాడు. గ్రామంలోని టీవీ కేబుల్ సెంటర్‌లో దినసరి కూలీగా పని చేసేవాడు. కొద్దిరోజులుగా ఆ పనికి వెళ్లకుండా ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలో కూలీ పనులు చేసినా పూట గడవడం గగనమవుతోందని, ఏదైనా పని చూసుకోవాలని తల్లి జ్యోతి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన తరుణ్ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. మృతుడి తల్లి జ్యోతి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం స్థానికులు విరాళాలు పోగు చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

నీటిలో మునిగి వ్యక్తి మృతి

సుల్తానాబాద్, మే 23 : బావిలో పడిపోయిన మోటార్‌ను తీయడానికి ప్రయత్నించిన ఓ వ్యక్తి నీటిలో మునిగి చనిపోయాడు. సుల్తానాబాద్ పట్టణంలోని గడిమహల్‌కు ఖాజావలి ఇంటిలోని బావిలో మోటార్, పైపులు పడిపోయాయి. వాటిని తీయడం కోసం మండలంలోని కనుకులగాంధీనగర్ గ్రామానికి చెందిన కొండపలకల అలియాస్ గట్టు శంకర్(54) అనే వ్యక్తిని తీసుకువచ్చాడు. శంకర్ బావిలో దిగి ముందు ఒకసారి లోపలి నుంచి పైపులు తీసుకొచ్చి అందించాడు. రెండోసారి మోటార్ కోసం దిగిన శంకర్ తిరిగి పైకిరాలేదు. దాంతో ఆందోళన చెంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అలాగే పెద్దపెల్లి అగ్నిమాపక దళ సిబ్బందికి కూడా సమాచారం అందించడంతో వారు వచ్చి నిచ్చెన సాయంతో బావిలోంచి శంకర్ మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు.

పనికి తీసుకువచ్చిన వ్యక్తి ఇంటి ఎదుట ఆందోళన

బావిలో నుంచి మోటర్ కోసం గట్టు శంకర్‌ను తీసుకొనివచ్చిన ఖాజావాలి ఇంటి ఎదుట మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కనుకుల గాంధీనగర్ నాయకులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్‌లు చేరుకుని తెలుసుకుని వారిని సముదాయించారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

నిద్రలోనే మృత్యు ఒడికి..

ఇటుకబట్టీ షెడ్ వద్ద విద్యుదాఘాతంతో తల్లీకూతుళ్ల మృతి



బేని బిందాని మృతదేహం



బాబి బిందాని మృతదేహం

కరీంనగర్ క్రైం, మే 23 : పొద్దంతా ఇటుకబట్టీలో పనిచేసిన తల్లీ బిడ్డలు అక్కడే యజమాని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లో రాత్రి నిద్రిస్తుండగా విద్యుధాఘాతంతో దుర్మరణం చెందారు. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామ పరిధిలో లక్ష్మి ఇటుకలబట్టీ వద్ద షెడ్‌లో నివాసం ఉంటున్న ఒడిస్సా రాష్ట్రం నవరంగపూర్ జిల్లా పక్కన్ గూడ గ్రామానికి చెందిన బేని బిందాని(36), బాబి బిందాని(18)లు విద్యుధాఘాతంతో గురువారం వేకువజామున నిద్రలోనే మృతి చెందారు.

ఒడిస్సాకు చెందిన విద్యాధర్ బిందానికి ఇద్దరు భార్యలుండగా పెద్ద భార్య బేని బిందాని, ఆమె కూతురు బాబి బిందాని, కొడుకు ధశరథ్ బిందానిలు కొంత కాలంగా లక్ష్మి ఇటుకల బట్టీలో పని చేస్తూ ముగ్గురు అక్కడే తాత్కాలిక షెడ్‌లో నివాసం ఉంటున్నారు. విద్యాధర్ బిందాని తన చిన్న భార్యతో కలిసి మరొక ఇటుకబట్టీలో పనిచేస్తూ మరోచోట ఉంటున్నాడు. బేని బిందాని, ఆమె కూతురు బాబి బిందాని, కొడుకు ధశరథ్‌బిందానిలు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇటుకబట్టీలో పనిచేసి అనంతరం వారి గదిలో భోజనం చేసి రాత్రి 9 గంటలకు నిద్రించారు. అర్ధరాత్రి తరువాత గాలివానకు గదిలోని విద్యుత్‌వైర్ తెగి గది ఇనుప తలుపుపై పడింది. తలుపునకు సమీపంలో నిద్రిస్తున్న బాబి బిందాని నిద్రలో ఇనుప తలుపునకు చేయి తాకగానే ఆమె విద్యుధాఘాతానికి గురికాగా, ఆమె పక్కనే నిద్రిస్తున్న తల్లి బేని బిందానికి కూడా విద్యుత్‌షాక్ తగిలింది. ఇద్దరూ నిద్రలోనే మృతి చెందారు. పక్కనే ఉన్న కొడుకు ధశరథ్ బిందానికి ఏమీ కాలేదు.

గురువారం వేకువ జామున ఇటుకబట్టీలో పనిచేసే తోటి కార్మికుడు జగన్నాథ్ బిందాని వారి గది వద్దకు వచ్చి పనికి వెళదామని తలు పుతట్టగా అతనికి విద్యుత్‌షాక్ తగిలింది. వెంటనే ఈ విషయాన్ని బేని బంధాని భర్త విద్యాధర్ బిందానికి ఫోన్ చేసి తెలిపాడు. విద్యాధర్ బిందాని వచ్చిన తరువాత విద్యుత్ సరఫరా నిలిపివేసి గదిలోపలికి వెళ్లి చూడగా అప్పటికే తల్లీకూతుళ్లు మరణించి ఉన్నారు. బాబి బిందాని మోచేతి వద్ద విద్యుత్ షాక్‌తో కమిలి పోయిన గాయం ఉంది. అయితే బుధవారం అర్ధరాత్రి వీచిన గాలి వానకు విద్యుత్‌వైర్ తెగి ఇనుప తలుపుపై పడటంతో విద్యుత్ సరఫరా అయి ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తపల్లి పోలీసులు తెలిపారు.

లారీ, కారు ఢీ

కొడుకు మృతి తండ్రికి తీవ్రగాయాలు



మహాజన్ సాయిఅక్షయ్ (ఫైల్)

ఇబ్రహీంపట్నం/ మెట్‌పల్లి రూరల్, మే 23: ఇబ్రహీం పట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో గురువారం మేకువ జామున ఎదురు ఎదురుగా లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో కొడుకు మహాజన్ సాయిఅక్షయ్(19) మృతి చెందగా, తండ్రి మహాజన్ శివరామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహాజన్ సాయిఅక్షయ్ ఇటీవల ఇంటర్ మీడియట్ పూర్తి చేశాడు. కొడుకు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లోని కాలేజీల వివరాలను తెలుసుకోవడానికి తండ్రి మహాజన్ శివరామకృష్ణ తన కుమారుడితో కలిసి బుధవారం ఏపీ15బీకే5454 అనే నంబర్ గల కారులో వెళ్లి తిరిగి రాత్రి మెట్‌పల్లికి బయలు దేరారు.

ఈ క్రమంలో గురువారం మేకువ జామున బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి హనుమాన్ ఆలయంలో సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ప్రమాదంలో మహాజన్ సాయిఅక్షయ్ అక్కడికక్కడే మృతి చెందగా శివరామకృష్ణ రెండు కాళ్లు, చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం ఇవ్వగా గాయాలపాలైన శివరామకృష్ణకు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ ఆసపత్రికి తరలించారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించినం దుకు ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అవార్డు అందుకొని మంచి భవిష్యత్ ఉన్న సాయిఅక్షయ్ మృతి చెందడం, తండ్రి శివరామకృష్ణ తీవ్ర గాయాలపాలవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

విద్యుదాఘాతంతో రైతు మృతి

జమ్మికుంట రూరల్, మే 23: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ (43) అనే రైతు విద్యుదాఘాతానికి మృతి చెందాడు. బుధవారం అర్ధరాత్రి ఈదురుగాలులు వీచి వర్షం కురిసింది. శ్రీనివాస్ ఇంట్లో సర్వీస్ వైరు లూజు అయి కిందకు వేలాడింది. తెల్లవారు జామున సర్వీస్ వైరును కర్రతో సరిచేసే సమయంలో శ్రీనివాస్ విద్యుదాఘాతానికి గురై అక్కడికి అక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ భార్య మల్లేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.



శ్రీనివాస్ మృతదేహం

కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం

కోల్‌సిటీటౌన్, మే 23:రామగుండం కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో గత నాలుగురోజులుగా మంచినీరు సరఫరా లేక ఇబ్బందులుపడుతున్నారని, సింగరేణి కార్మిక కుటుంబాలకు కలుషితమైన మురుగునీటిని సరఫరా చేస్తున్నారని ఇప్పటికైనా సింగరేణి ఆర్‌జీ-1 అధికారులునిర్లక్ష్యం వీడి కలుషితం లేని తాగునీరును అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(టీఎన్‌యూసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖనిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ రామగుండం కమిషనర్ స్పందించి మంచినీరుని అందించాలని, సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు కలుషితం లేని మంచినీరును అందించాలని, కార్మిక కుటుంబాల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్‌జీ-1జీఎం బాధ్యత వహించాలని, లేనిపక్షంలో జీఎం కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రెడ్డి, సల్ల రవీందర్, గుండెబోయిన ఓదెలు, చిటికెల రాజలింగం, పెగడపల్లి రాజనర్సు, వీరేందర్, సుందిళ్లస్వామి పాల్గొన్నారు.

రోడ్డుపై షెడ్డు నిర్మాణం తొలగించాలి

పెద్దపల్లిటౌన్, మే 23: పెద్దపల్లి పట్టణం శాంతినగర్ శ్రీ కోదండ రామాలయం ముందు పాత రైల్వేగేట్‌కు వెళ్లే తారురోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణాన్ని తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో వెల్లడించారు. రోడ్డుపై షెడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పద్మ, సత్యవతి, అలివేని, రమణ, సునీత, అరుణ, అంజలి, దేవిక, రాధ, హారిక, విజయ, పోషం, రాజయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

పెద్దపల్లిటౌన్, మే 23: పట్టణంలోని బంధంపల్లి చెరువు పరిసరాల్లో ఉన్న వ్యవసాయ కాలువ నందు గుర్తుతెలియని లభించిందని పెద్దపల్లి పోలీసులు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 40 నుంచి 45 వరకు ఉంటుందని తెల్లని చొక్కా కలిగి నీలి రంగు లుంగీ, పంచ కలిగి ఉందని ఆచూకీ కోసం 8712656505, 8712656506 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దపల్లిటౌన్, మే 23: ఇటీవల జెండా చౌరస్తాలో అగ్ని ప్రమాదం సంభవించి మూడు షాపులు కాలిపోగా కాగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా సేకరించిన మొత్తం ఆర్థిక సహాయాన్ని గురువారం ముగ్గురు షాపుల యజమానులకు అందజేశారు. ఛాంబర్‌ఆఫ్ కామర్స్ ప్రధానకార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్క వ్యాపారస్తునికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారదా, ఉపాధ్యక్షులు మాదురి వినోద్ కుమార్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్, మిట్టపల్లి మధునయ్య, హైటెక్ శ్రీనివాస్,కట్ట సదానందం పాల్గొన్నారు.

మెరిసిన తెల్ల బంగారం

జమ్మికుంట, మే 23: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో తెల్ల బంగారం మెరిసింది. క్వింటాల్‌కు గరిష్ఠంగా 7,550 రూపాయలు పలికింది. వారం క్రితం క్రమంగా తగ్గిన పత్తి ధర క్వింటాల్‌కు 7,050 రూపాయలకు చేరుకుంది. ప్రభుత్వ మద్ధతు ధర 7,020 ఉండగా, ఆ సమయంలో ప్రైవేట్ ట్రేడర్స్ 30 రూపాయలు మాత్రమే ఎక్కువ చెల్లించి పత్తి కొన్నారు. ఫిబ్రవరిలో మద్ధతు ధర కన్నా ఎక్కువ ధర పలకడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లను నిలిపివేసింది.

ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు


కొలనూర్‌లో బుద్ధ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


ఖనిలో అంబేద్కర్ భవన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

ఓదెల, మే 23 : మండలంలోని కొలనూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం బుద్ధ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు రత్నం మాట్లాడుతూ బుద్ధుని ప్రవచనాలు ప్రతి కుటుంబానికి ఆదర్శమని కుటుంబాల జీవన విధానం గ్రామీణ జీవన విధానాలు ఆయన ప్రవచనాల ద్వారా ఆదర్శంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ శంకర్, దొడ్డె శంకర్, సాతురి రాజేశం, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధర్మారం : మండల కేంద్రంలో గల గౌతమ బుద్ధ ఫంక్షన్‌హాల్ ఎదురుగా గురువారం బుద్ధ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొల్లి స్వామి, ద్యాగేటి కొంరయ్య, బైకాని మల్లమ్మ, గోనే సత్యం, నార రాజేందర్, బత్తిని గంగయ్య పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్ : గౌతమ బుద్ధుడి జయంతి గురువారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్‌లో తథాగత గౌతమ బుద్ధుడి జయంతి నిర్వహించారు. ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా కోకన్వీనర్ దుబాసి బొందయ్య, గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. బుద్ధిని ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, రవికుమార్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి : మండలంలోని వడుకాపూర్ గ్రామ శివారులోగల బౌద్ధ స్థూపం వద్ద గురువారం బుద్ధ జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, పుల్లయ్యకాంబ్లే, పాటకుల భూమయ్య, రేచవేని బాలయ్య, తువ్వ లింగయ్య, తకాయి తదితరులు పాల్గొన్నారు.

ఖనిలో కన్నుల పండువగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

కోల్‌సిటీటౌన్, మే 23: గోదావరిఖని బస్‌డిపో సమీపంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా వేదపండితులు గోవర్ధనగిరి జన్నాథచార్యులు, కలివెండి శషకుమార్ శర్మ, కంజర్ల వెంకన్న, రాజేశ్వర భవన్ సురేష్ శర్మమంత్రోచ్చరణ మధ్య కల్యాణ మహోత్సవం కొనసాగింది. ఈ కల్యాణానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత హాజరై పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు అచ్చె వేణు, గోటిగారు శ్రీనివాస్, దేవి లచ్చయ్య, కోటేశ్వరరావు, మిట్ట శంకర్, వెంకన్న, కొమురయ్య, శ్రీనివాస్, చిరంజీవి, సట్టు శ్రీనివాస్, సదానందం, నరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బుర్ర జగన్నాథం, భక్తులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు


షాపును తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ, వ్యవశాయ అధికారి

పాలకుర్తి, మే 23: మండలం పరిధిలోని పలు ఎరువుల,విత్తనాల షాపులను గురువారం బసంత్‌నగర్ ఎస్‌ఐ ఆర్ స్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రకాష్‌లు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపులలో ఉన్న నిలువలు, అమ్మిన ఎరువులు,విత్తనాల వివరాలు సేకరించడంతో పాటు యజమానులు లూజు క్రిమి సంహారక మందులు, నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.

ఒప్పందం ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వాలి


ఎన్టీపీసీ ఆసుపత్రిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

జ్యోతినగర్, మే 23 : గతంలో ఎన్టీపీసీ యాజమాన్యంతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు, అలవెన్సులు చెల్లించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి, ఎన్‌బిసి సభ్యుడు బాబర్ సలీంపాషా డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పీటీఎస్‌లోని ఎన్టీపీసీ ఆసుపత్రి ముందు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలతో జరిగిన అగ్రిమెంటును పూర్తి స్థాయిలో అమలు చేసి కార్మికులకు యాజమాన్యం భరోసా కల్పించాలని బాబర్ కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఆసుత్రిలో టెంటర్ దక్కించుకున్న కొత్త కాంట్రాక్టు సంస్థ కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం కార్మికులకు వేతనాలు, ఏరియర్స్‌ను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని, అవసరమైతే అర్బిట్రేషన్‌కు వెళ్లి ఎన్టీపీసీ యాజమాన్యం, కాంట్రాక్టరుపై కేసు పెడతామని బాబర్ సలీంపాషా స్పష్టం చేశారు. స్కావెంజర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లుగానే ఎన్టీపీసీ ఆసుపత్రిలో పని చేస్తున్న స్కావెంజర్లకు అంతే మొత్తంలో అలవెన్సులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆసుపత్రితో పాటు ప్రాజెక్టులో పనులను స్తంబింపజేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయండి


వీధిలైట్లు లేని తొమ్మిదో వార్డు

ఓదెల, మే 23 : మండల కేంద్రంలో 9వ వార్డులో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు వార్డు ప్రజలు జాగారం చేయాల్సిందే.. విషసర్పాల రాకుండా ఆరుబయట కావలి ఉండాల్సిన పరిస్థితి.. వీధిలైట్ల కోసం గతంలో గ్రామానికి చెందిన తాటికొండ కృష్ణమాచారి అనే సామాజిక కార్యకర్త అధికారులకు వినతిపత్రాలను సమర్పించినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో అభివృద్ధి పనులు


మొట్లపల్లి పాఠశాలలో మరమ్మతు పనులు

కాల్వశ్రీరాంపూర్, మే 23: మండలంలోని 38ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు రూ.1.7కోట్ల నిధులు మంజూరైనట్లు ఏఈ మల్లేశం తెలిపారు. ఆయా గ్రామాలలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, గదుల మరమ్మతులు కోసం ఈ నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పెద్ద రాతుపెల్లి ప్రభుత్వ పాఠశాలకు రూ.7.15లక్షలు, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ పాఠశాలకు రూ.1.9లక్షలు, ప్రైమరీ పాఠశాలకు రూ.1.9 లక్షలు, జిల్లా పరిషత్ పాఠశాలకు 4.5లక్షలు, తారుపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.1.9లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.7.4లక్షలు, ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.1.9లక్షలు, చిన్న రాతుపెల్లి పాఠశాలకు రూ.2.8లక్షలు, గంగారం ప్రాథమిక పాఠశాలకు రూ.1.35లక్షలు, ఉషన్నపల్లె పాఠశాలకు రూ.2.4లక్షలు, లక్ష్మీపురంనకు రూ.1.9లక్షలు, పందిళ్ళ ప్రాథమిక పాఠశాలకు రూ.4.09 లక్షలు, ఉన్నత పాఠశాలకు రూ.6.9లక్షలు, పెద్దంపేటకు రూ.2.15లక్షలు, అంకంపల్లె పాఠశాలకు రూ.4.4లక్షలు, మడిపెల్లికి రూ.2.55లక్షలు, ఆశన్నపల్లెకు రూ.2.9లక్షలు, మంగపేట ఉన్నత పాఠశాలకు రూ.9.4లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.4.15లక్షలు, తెనుగు పల్లెకు రూ.3.75లక్షలు, పెగడపల్లి ఉన్నత పాఠశాలకు రూ.2.4లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.1.9లక్షలు, ఎస్సీకాలనీ మల్యాలకు 2.15లక్షలు, పాఠశాలకు రూ.7.15 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.1.9లక్షలు, జగ్గయ్య పల్లెకు రూ.1.25 లక్షలు, కొత్తపల్లికి రూ.5.9లక్షలు, మిర్జాంపేట ఉన్నత పాఠశాలకు రూ.7.65, పోచంపల్లికి రూ.6.4లక్షలు, మొట్లపల్లి ఉన్నత పాఠశాలకు 10.35 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.4.65 లక్షలు, ఇదిలాపూర్‌కు రూ.4.4లక్షలు, జాఫర్‌ఖాన్ పేటకు రూ.8.3లక్షలు, కునారం జిల్లా పరిషత్‌కు రూ.2.4లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.1.9లక్షలు, వెన్నంపల్లి ఉన్నత పాఠశాలకు రూ.13.4లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.5.4లక్షల నిధులు మంజూరు కాగా స్వశక్తి గ్రూపు సంఘాలు ఈ పనులు చేస్తున్నట్లు ఏఈ తెలిపారు.



చెరువు పరిసరాల్లో.. పారిశుధ్య పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎస్వోటూ జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, మే 23: మిషన్ లైఫ్‌స్టైల్ ఎన్విరాన్‌మెంట్‌లో భాగంగా గురువారం సింగరేణి ఆర్జీ-2 యాజమాన్యం అల్లూరు చెరువు పరిసరాలను శుభ్రం చేసే పనులను ఎస్వోటూ జీఎం వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మిషన్ లైఫ్‌స్టైల్ అమలు కోసం నోడల్ మంత్రిత్వశాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. అల్లూరు చెరువు కట్టపై మొక్కలను, చెత్తను శభ్రం చేయనున్నట్టు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు అనిల్‌కుమార్, బుక్య దేశాయి, సురేష్‌బాబు పాల్గొన్నారు.

సీఎండీతో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ భేటీ


డెనిస్ ఈటెన్‌తో మాట్లాడుతున్న సీఎండీ ఎన్ బలరాం

గోదావరిఖని, మే 23: సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో నిర్దేశించుకున్న 100మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సింగరేణి సీఎండీ ఎన్ బలరాంతో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్, తదితర సంస్థలతో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సేవలు స్వీకరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబరులో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ వివరించారు. అలాగే మైనింగ్ రంగంలో నూతన సాంకేతికతలపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ప్రగతికి దోహదపడే అంశాలపై తగిన సహకారాన్ని అవసరమైనప్పుడు స్వీకరిస్తామని సీఎండీ బలరాం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా కమిషనర్‌తో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ దస్త్రాల ఉన్నారు.

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు డీఏ చెల్లించాలి


డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యాదగిరి సత్తయ్య

యైటింక్లయిన్‌కాలనీ, మే 23: పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన సింగరేణి ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా పరిగణించాలని కోరుతూ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్‌ను కోరారు. గురువారం గోదావరిఖని పర్యటనకు వచ్చిన డైరెక్టర్‌ని కలిసి ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు. క్లరికల్, ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారని, వారికి ఓడీగా పరిగణించి టీఏ, డీఏ చెల్లించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో బొగ్గు పరిశ్రమలోని కార్మికులు ఎన్నికల విధుల్లో పాల్గొంటే ఆన్‌డ్యూగా పరిగణిస్తున్నారని, సింగరేణిలో మాత్రం అమలు చేయడం లేదని అన్నారు.

వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ వడ్డెపల్లి కుమారస్వామి, ఎస్అండ్ పీసీ పిట్ సెక్రెటరీ నాగేంద్రప్రసాద్, మహిపాల్, సాయి కిరణ్ ఉన్నారు.

వదంతులు నమ్మవద్దు

● ఫారెస్టు అధికారులు


రేగడిమద్దికుంట శివారులో కనిపించిన పాదముద్రలు

సుల్తానాబాద్, మే 23: మండలంలోని రేగడి మద్దికుంట శివారులో చిరుత పులులు సంచరిస్తున్నట్లు వదంతులు వ్యాపించాయి. మద్దికుంట పరిధిలోని గుట్టల ప్రాంతంలో చిరుతపులుల పాదముద్రలను పోలిన గుర్తులను గురువారం ఉదయం పొలాలకు వెళ్లే రైతులు గుర్తించారు. స్థానిక ఎస్సారెస్పీ డి 86 ప్రధాన కాలువ పక్కన దారిలో ఈ ముద్రలు కనిపించాయి. దీంతో అటవీ శాఖ అధికారులకు రైతులు సమాచారం అందించారు. దాంతో ఫారెస్ట్ అధికారులు అక్కడికి వచ్చి వాటిని పరిశీలించి అవి చిరుతపులుల పాదముద్రలు కావని తేల్చారు. వదంతులను నమ్మవద్దని సూచించారు.

ఓదెల: మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి, గోపరపల్లి పరిసరాల్లో మూడు రోజుల నుంచి పిల్లిజాతి జంతువు సంచరిస్తున్నట్లు కనగర్తి అనుబంధ గ్రామం కందులపల్లికి చెందిన సదాశివ్ విలేకరులకు తెలిపాడు. పిట్టల ఎల్లయ్యపల్లి నుంచి కొలనూర్ వైపు వెళ్తుండగా కనపడిందన్నాడు. చిరుతపులులను పోలి ఉండే పునుగు పిల్లులు ఓదెల మండలంలో ఇటీవల సందరిస్తుండడం గమనార్హం. ఓదెల గుట్టకు కూడా రెండు రోజుల క్రితం పునుగుపిల్లులు సంచరించాయి. ఇవి కోళ్లు, కుందేళ్లను వేడుతాయని, ఎవరికి హానిచేయవని, వీటి అడుగుజాడలు కూడా చిరుతపులుల పాదముద్రలను పోలి ఉంటాయని అటవీ అధికారులు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందించిన మిత్రులు

కాల్వశ్రీరాంపూర్, మే 23: మండల కేంద్రానికి చెందిన ఎండీ యాకూబ్ అనారోగ్యంతో జమ్మికుంట ఆసుపత్రిలో ఉండగా ఆయనతో చదువుకున్న మిత్రులు స్పందించారు. నిరుపేద అయిన యాకూబ్ వైద్య ఖర్చుల కోసం తమ వంతు సహాయంగా రూ.20వేలు అందజేశారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి యాకూబ్‌కు సహాయం అందించాలని ఆయనతో కలసి చదువుకున్న స్నేహితులు కోరారు. బాధితునికి సహాయం అందించిన వారిలో చిలుముల శ్రీనివాస్, ఆషాడపు సురేష్, జాలిగం రాజ్‌కుమార్, కలవేన స్వామి, మెట్టు శ్రీకాంత్ ఉన్నారు.

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలు

- మూడు రోజుల పాటు జరిగిన వేడుకలు


చందనంతో అలకరించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

పెద్దపల్లి రూరల్,మే23: మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు గురువారం వైభవోపేతంగా ముగిశాయి. మూడు రోజులుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జయంతి సందర్భంగా లక్ష పుష్పార్చన, సహస్ర కంకుమార్చన, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా గురువారం స్వామివారికి, అమ్మవారికి చందనోత్సవం నిర్వహించి ఉత్సవాలను ముగించారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రాజరాజేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

మంథని, మే 23: స్థానిక ప్రభుత్వ కళాశాల ఎదురుగా ఉన్న శివలింగ ప్రాంగణాన్ని పలువురు భక్తులు అభివృద్ధి చేయగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రపురి శ్రీరాజరాజేశ్వరస్వామిగా శివ లింగానికి నామకరణం చేసి స్వామివారికి వేద పండితులు దూలం రమేష్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి పూర్తి స్థాయిలో సహకారం

కోల్‌సిటీ, మే 23: ఎఫ్‌సీఐ వీర్లపల్లి సమీపంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమానికి తనవంతుగా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని, 500గజాల స్థలాన్ని కూడా వృద్ధుల సౌకర్యార్థం సమకూర్చుతానని గోదావరిఖని చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ క్యాస శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మ్యాన్‌కైండ్ ఫార్మా సంస్థ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ క్యాస శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాస శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసరా లేని వృద్ధులకు సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. ఇంత మంది వృద్ధులను చూస్తుంటే తన తల్లిదండ్రులను చూసినట్లు అయిందని భావోద్వేగానికి గురయ్యారు. వృద్ధుల నివాస సౌకర్యానికి తనవంతుగా పక్కనే ఉన్న తన స్థలంలో 500గజాలను ఉచితంగా ఇవ్వడంతో పాటు ఒక గది నిర్వహణ కూడా సహకారం అందిస్తానన్నారు. డాక్టర్ లక్ష్మీవాణి మాట్లాడుతూ ప్రతి నెలలో ఒక ఆదివారం ఆశ్రమంలోని వృద్ధ మహిళలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మ్యాన్‌కైండ్ ఫార్మ సీనియర్ బిజినెస్ ఆఫీసర్ జితేందర్, ఆశ్రమ అధ్యక్షులు పీటీ స్వామి, నిర్వాహకులు మాధవరెడ్డి పాల్గొన్నారు.

విత్తన డీలర్లకు అవగాహన


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనాథ్

కాల్వశ్రీరాంపూర్, మే 23: మండలంలోని పెగడపల్లి గ్రామ రైతు వేదికలో గురువారం కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల విత్తన డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ మాట్లాడుతూ డీలర్లందరూ తప్పకుండా విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర ఉంచుకొని రైతులకు మేలు రకమైన విత్తనాలు విక్రయించాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు విక్రయిం చినట్టు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. డీలర్లందరూ రైతులకు అమ్మిన విత్తన రశీదు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కమాన్‌పూర్, మే 23 : కరీంనగర్, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో గల విత్తన పరిశోధన స్థానాల్లో శుక్రవారం విత్తన మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమాన్‌పూర్ మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరిశోధన స్థానాల్లో శాస్త్రవేత్తలు రూపొందించిన వివిధ రకాల విత్తనాలను విక్రయించడం జరుగుతుందని, రైతులు విత్తనమేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మట్టి అక్రమ రవాణా చేస్తున్న లారీల పట్టివేత


తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న మట్టి లారీలు

రామగిరి, మే 23: మండలంలోని జేఎన్టీయూకళాశాల సమీపంలో గురువారం రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను పట్టుకున్నారు. రామగుండం మండలం అల్లూరు గ్రామ శివారులోని చెరువు నుంచి అక్రమంగా కోల్‌కారిడార్ రహదారిలో అక్రమంగా మట్టి తరలింపు చేపడుతున్న ఐదు లారీలను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట కస్టడీలో ఉంచారు.

కమాన్‌పూర్, మే 23: మండలంలోని అల్లూరు శివారులోని చెరువు నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి మట్టిని తరలిస్తున్న లారీలను గురువారం రెవెన్యూ పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్న ఐదు వాహనాలను కమాన్‌పూర్ క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నారు. పట్టుకున్న లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.